క్లుప్తంగా

రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రఘునాథ్

సుల్తానాబాద్‌రూరల్: తెలంగాణ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభాపాటవ పరీక్షలో సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి మోడల్ స్కూల్ పదో తరగతి విద్యార్థిని దాసరి శరణ్య సత్తా చాటింది. మూడవ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రఘునాథ్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థిని అభినందించారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఫర్హీన్, అఫ్సర్, కుమారస్వామి, లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

యైటింక్లయిన్‌కాలనీ: నేషనల్ లెవల్ కరాటే చాంపియన్‌షిప్‌– 2024 పోటీల్లో యైటింక్లయిన్‌కాలనీలోని కేజీబీవీ పాలకుర్తి బాలికల పాఠశాల విద్యార్థులు గోల్డ్‌మెడల్స్ సాధించారు. ఈనెల 4న మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో అండర్‌–14 విభాగంలో నిర్వహించిన పోటీల్లో 12 మంది కేజీబీవీ విద్యార్థులు పాల్గొనగా, ఆరుగురు గోల్డ్, ఐదుగురు సిల్వర్, ఒకరు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. విద్యార్థులను పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్వరూప, ఉపాధ్యాయులు అభినందించారు.

‘సక్రెడ్‌హార్ట్’, ఒకినోవా రెడ్ డ్రాగన్ విద్యార్థులకు పతకాలు



పతకాలు సాధించిన ఒకినోవా రెడ్ డ్రాగన్ విద్యార్థులు

గోదావరిఖనిటౌన్: ఇటీవల కరీంనగర్, బెల్లంపల్లిలో నిర్వహించిన ఇండో అండ్ నేపాల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ జాతీయస్థాయి కరాటే పోటీల్లో స్థానిక సక్రెడ్ హార్ట్ పాఠశాలకు చెందిన మేడి అమృత్‌సాయి, కంప రిషివరుణ్ సిల్వర్ మెడల్స్ సాధించారు. విద్యార్థులను కరస్పాండెంట్ లవ్‌లీ జాకబ్, ప్రిన్సిపాల్ జ్యోత్స్న, ఈశ్వరి పాలెపు, ప్రైమరీ ఇంచార్జ్ ఇన్నమ్మ, ఎన్‌సీసీ అధికారి జ్యోత్స్న అభినందించారు. అలాగే ఈ నెల 3,4వ తేదీల్లో కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఇండో నేపాల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ జాతీయస్థాయి కరాటే పోటీల్లో గోదావరిఖని ఒకినోవా రెడ్‌డ్రాగన్ కరాటే ఇన్‌స్టిట్యూట్ నుంచి 11మంది విద్యార్థులు పాల్గొని బంగారు, వెండి పతకాలు సాధించారు. విద్యార్థులను ఇన్‌స్టిట్యూట్ ఫౌండర్ మొండయ్య, సీనియర్ కోచ్ కాంతికుమార్ అభినందించారు.

యోగా పోటీల్లో సత్తాచాటిన అక్షయ



బహుమతి అందుకుంటున్న అక్షయ

యైటింక్లయిన్ కాలనీ: యోగా పోటీల్లో యైటింక్లయిన్ కాలనీ 18వ డివిజన్ అల్లూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని అక్షయ సత్తా చాటింది. కాకా వెంకటస్వామి మెమోరియల్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలో ఈనెల 4న నిర్వహించిన యోగా, కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో 5వ తరగతి చదువుతున్న అక్షయ పాల్గొని తృతీయస్థానంలో నిలిచింది. ఈసందర్భంగా విద్యార్థిని హెచ్‌ఎం గోపికృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

బ్రాహ్మణపల్లి విద్యార్థికి పురస్కారం



పురస్కారం అందజేస్తున్న అకాడమీ సభ్యులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థి సుద్దాల శ్రీసుహాసనకు బిట్‌–బిట్ డాన్స్ అకాడమీ పురస్కారం దక్కింది. జబర్దస్త్ ఫేమ్ వెంకీ మంకీ, యూట్యూబ్ స్టార్ వర్షిణి చేతుల మీదుగా సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారు.

సమ్మక్క భక్తులకు

మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్
- ఎన్టీపీసీ స్థలంలో నిర్మించిన ప్రహరీ తొలగింపు



కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఠాకూర్

రామగుండం: సమ్మక్క– సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు కమిటీ మెరుగైన సౌకర్యాలు కల్పించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ అన్నారు. సోమవారం గోలివాడ జాతరలో అభివృద్ధి పనులు ప్రారంభించి మాట్లాడారు. జాతర ప్రాంగణానికి సమీపంలోని ఎన్టీపీసీ స్థలంలో యాజమాన్యం ప్రహరీ నిర్మిస్తుండటంతో భక్తులకు అసౌకర్యంగా మారిందని, పనులు నిలిపివేయాలని ఇప్పటికే కలెక్టర్ ఆదేశించినా యాజమాన్యం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. ప్రజాపాలనపైనే తాను ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొంటూ భక్తులకు అసౌకర్యంగా ఉన్న ప్రహరీ పిల్లర్లను ఎమ్మెల్యే స్వయంగా జేసీబీ కూల్చివేశారు. జాతరలో భక్తుల తాకిడి అధికంగా ఉండనున్న నేపథ్యంలో వృద్ధులు, గర్భిణులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేయాలని కమిటీకి సూచించారు. మెరుగైన తాగునీటి వసతి, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, గోదావరినది నీటిలో, ఒడ్డున, జాతర ప్రాంగణంలో ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్మికులు అప్రమత్తంగా ఉంటూ పరిశుభ్రతకు పాటుపడాలని ఆదేశించారు. కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ పెంద్రు హన్మాన్‌రెడ్డి, ఈవో రాజ్‌కుమార్, తహసీల్దార్ రామ్మోహన్‌రావు, ఎంపీపీ దుర్గం విజయ, వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి, ఎంపీడీవో యాదగిరి, ఎంపీవో మోతె సమ్మిరెడ్డి, ప్రత్యేకాధికారి గండ్ల స్వరూపరాణి, పంచాయతీ కార్యదర్శి స్రవంతి తదితరులున్నారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం

రామగుండం 20వ డివిజన్‌లో చేపట్టిన ఓపెన్ డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రారంభించారు. రూ.15లక్షల వ్యయంతో పాత ఎంపీడీవో కార్యాలయం నుంచి ఎస్టీ కాలనీ వరకు పనులు చేపట్టామని పేర్కొన్నారు. కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్, నాయకులు సిరిశెట్టి సతీశ్, అనుమాస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నిర్వహించాలి

జ్యోతినగర్: వన దేవతల జాతరను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. గోదావరినది ఒడ్డున జరగనున్న సమ్మక్క–సారలమ్మ జాతర ఏర్పాట్లపై సోమవారం ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్‌లోని మిలినీయం హాలులో సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్‌ఎఫ్‌సీఎల్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. సంస్థలు చేపట్టనున్న పనులపై ఆరా తీశారు. మేయర్ అనిల్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగేశ్వరరావు, సింగరేణి జీఎం శ్రీనివాస్, ఎన్టీపీసీ ఏజీఎం(హెచ్‌ఆర్) బిజయ్‌కుమార్ సిగ్దర్, ఆర్‌ఎఫ్‌సీఎల్ అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

రామగుండం కార్పొరేషన్ ఐదో డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌కు డీసీసీ కార్యదర్శి ఎండీ.రహీం సోమవారం వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

జాతరలో హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు నిషేధం

- మేయర్ అనిల్‌కుమార్



మాట్లాడుతున్న మేయర్ అనిల్‌కుమార్

కోల్‌సిటీ: గోదావరిఖని సమ్మక్క– సారలమ్మ జాతరలో అనధికారిక హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం నిషేధించినట్లు రామగుండం నగరపాలక సంస్థ మేయర్ బంగి అనిల్‌కుమార్, కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్ తెలిపారు. సోమవారం సాయంత్రం బల్దియా కార్యాలయంలో వ్యాపారస్తులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు ఫ్లెక్సీల ప్రకటనలకు ప్రత్యామ్నాయంగా ఎల్‌ఈడీ తెరలు ఏర్పాటు చేసి ప్రచారం నిర్వహించుకోవచ్చని తెలిపారు. జాతరలో ఎల్‌ఈడీ తెరలు ఏర్పాటు చేసిన వారి నుంచి నగరపాలక సంస్థ ఎలాంటి రుసుము వసూలు చేయదని వెల్లడించారు. సమావేశంలో కార్పొరేటర్లు ధాతు శ్రీనివాస్, బాల రాజ్‌కుమార్, కన్నూరి సతీశ్, శంకర్‌నాయక్, కొమ్ము వేణు, దొంత శ్రీనివాస్, నాయకులు సలీం, కల్వల సంజీవ్, గాదం నందు, నగునూరి రాజు, నీలం గణేశ్, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు అశోక్‌రావు, చొక్కారపు వెంకటేశ్వర్లు, వాసంతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎస్సై శ్రీనివాస్

కాల్వశ్రీరాంపూర్: సైబర్ నేరాలపై విద్యార్థులకు పూర్తి అవగాహన ఉండాలని ఎస్సై టి.శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. ముఖ్యంగా విద్యార్థినులు, మహిళలు సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు, వీడియోలు పంపవద్దని, సైబర్ నేరగాళ్లు వాటిని తస్కరించి న్యూడ్ ఫొటోలుగా మార్ఫింగ్ చేసి బ్లాక్‌మేల్ చేసే ప్రమాదముందన్నారు. ఇటాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే తల్లిదండ్రులు, ఇంట్లో పెద్దవారికి, పోలీసులకు చెప్పాలని, దీంతో సైబర్ నేరగాళ్ల బారి నుంచి కాపాడే అవకాశం ఉంటుందన్నారు. అపరిచితులు చేసే ఫోన్‌కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వప్రసాద్, లెక్చరర్స్ బాలరాజు, రమేశ్, స్వప్న, రాము, అజ్గర్ హుస్సేన్, హెచ్‌పీసీ సంపత్, కానిస్టేబుల్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లపై సమీక్ష



మాట్లాడుతున్న తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి

సుల్తానాబాద్: మండలంలోని నీరుకుల్ల, నారాయణపూర్‌లో సమ్మక్క–సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులను తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి కోరారు. సుల్తానాబాద్ మినీ కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో పలువురు అధికారులు మాట్లాడారు. కమిటీ సభ్యులు ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వమించే జాతర కోసం రోజువారీ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. విద్యుత్ సౌకర్యం, తాగునీరు, పరిసరాలు శుభ్రంగా ఉండేలా పంచాయతీ పాలకవర్గం, సిబ్బంది, జాతర కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీసులు రూట్ మ్యాప్‌తో పాటు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. చెక్ డ్యామ్‌లో నీరు బాగా ఉన్నందునా గజఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. జాతర పరిసరాల్లో అనుమతి లేని మద్యం అమ్మకుండా చూడాల్సిన బాధ్యత ఎక్సైజ్ అధికారులపై ఉందన్నారు. సమావేశంలో ఎంపీడీవో శశికళ, ఎంపీవో ఫయాజ్‌అలీ, జాతర కమిటీ ఈవో శంకరయ్య, ఎస్సై వినీత, డాక్టర్ అనుదీప్, హెచ్‌ఎస్ వెంకట్‌రెడ్డి, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోటాపోటీగా సమ్మక్క జాతర వేలం



వేలంలో పాల్గొన్న గ్రామస్తులు

ఓదెల: మండలంలోని కొలనూర్ సమ్మక్క– సారలమ్మ జాతరలో దుకాణాల నిర్వహణకు సోమవారం చైర్మన్ దేవిడి శ్యాంరెడ్డి అధ్యక్షతన వేలం పోటాపోటీగా జరిగింది. వేలంలో చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన సుమారు 200 మంది పాల్గొన్నారు. కొబ్బరికాయలు, బెల్లం టెండర్‌ను పెరుకపల్లె గ్రామానికి చెందిన రాజ్‌కుమార్ రూ.1.63 లక్షలకు దక్కించుకున్నాడు. కోళ్ల విక్రయాలను రూ.1.51 లక్షలకు కొలనూర్‌కు చెందిన వీర్ల రాజేశ్, రూ.2 వేలకు బోల్‌ప్యాలాలను పర్శ రమేశ్, రూ.5 వేలకు మటన్‌షాపును సుల్తానాబాద్‌కు చెందిన ఇక్బాల్, రూ.2.82 లక్షలకు మద్యం షాపును గోపరపల్లె గ్రామానికి చెందిన జంగ దేవేందర్‌రెడ్డి దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కారెంగల శ్రీనివాస్, ఉపసర్పంచ్ పాకాల సంపత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవిగౌడ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె సంజీవరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, మాజీ సర్పంచులు డిల్లీ శంకర్, గుండేటి మధు, మాటూరి వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ పర్శ రమేశ్, ఎండోమెంట్ ఆఫీసర్ ముద్దసాని కుమారస్వామి, పాలకవర్గ సభ్యులు, ఆయా పార్టీల, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అబ్బాపూర్‌లో..

జూలపల్లి: మండలంలోని అబ్బాపూర్‌లో ఈ నెల 21 నుంచి 23 వరకు నిర్వహించే సమ్మక్క– సారలమ్మ జాతరలో దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు జాతర కమిటీ అధ్యక్షుడు పసునూటి శ్రీనివాస్, సభ్యుల సమక్షంలో వేలం నిర్వహించారు. కొబ్బరికాయలు, బెల్లం, కోళ్లు, కూల్‌డ్రింక్స్, అమ్మవార్ల ప్రసాదం లడ్డూ, పులిహోర దుకాణాల నిర్వహణకు వేలంలో రూ.70,150 సమకూరినట్లు అధ్యక్షుడు తెలిపారు.

సమ్మె పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రామగుండం: ఈనెల 16న దేశవ్యాప్త కార్మిక సమ్మె–గ్రామీణ బంద్ పోస్టర్‌ను సోమవారం పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో సీఐటీయూ ప్రతినిధులు ఆవిష్కరించారు. సమ్మెలో కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

జయప్రదం చేయండి

జ్యోతినగర్: దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.భిక్షపతి, ఏరియా కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్ భవన నిర్మాణ కార్మికుల అడ్డాలో మాట్లాడారు. ఎం.రామాచారి, తుంగపిండి మల్లేశ్, రవీందర్, ఎల్లయ్య, మార్త పోశం, వెంకటేశ్, సతీశ్, శెట్టి ఎల్లమ్మ, పిల్లి శాంత, రాజేశ్, నర్సయ్య, సారయ్య, విజయ్, వంశీ, భూక్య లక్ష్మి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

యైటింక్లయిన్‌కాలనీ: ఈనెల 16న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకుడు ఉల్లి మొగిలి పిలుపునిచ్చారు. సోమవారం ఆర్జీ–2 ఏరియా ఓసీపీ–3 స్టోర్‌లో కార్మికులతో కలిసి సమ్మె పోస్టర్ ఆవిష్కరించారు. రాజశేఖర్, నర్సింగ్, నరసింహులు, వెంకటేశ్, రషీద్‌ఖాన్, సాంబయ్య, శంకర్, ఎండీ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

‘బిరుదు’ మృతదేహానికి ఎమ్మెల్సీ నివాళి



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే విజయరమణారావు తదితరులు

సుల్తానాబాద్: అనారోగ్యంతో మృతిచెందిన మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు మృతదేహానికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తదితర నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. అతడి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

తీరనిలోటు

ఫెర్టిలైజర్‌సిటీ: పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు మృతి తీరని లోటని రామగుండం మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ అన్నారు. అతడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



పరామర్శిస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలి

- ఎంపీపీ తానిపర్తి స్రవంతి



మాట్లాడుతున్న ఎంపీపీ స్రవంతి

ఎలిగేడు: ప్రత్యేక అధికారులు ప్రజలతో మమేకమై గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని ఎలిగేడు మండల పరిషత్ అధ్యక్షురాలు తానిపర్తి స్రవంతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఏవో ఉమాపతి వ్యవసాయం గురించి వివరించారు. టీసెర్ప్ ద్వారా మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలు అందిస్తున్నామని ఏపీఎం సుధాకర్ పేర్కొన్నారు. రుణాల రికవరీలో అక్కడక్కడా కొన్ని ఇబ్బందులు ఉన్నట్లు తెలిపారు. మండలంలో బడి మానేసిన పిల్లలను ఏడుగురిని గుర్తించి బడిలో చేర్పించేందుకు చర్యలు చేపట్టినట్లు ఎంఈవో కవిత తెలిపారు. కాగా మండలంలోని ఎలిగేడు, సుల్తాన్‌పూర్, ధూళికట్ట ఉన్నతపాఠశాలల్లో 10వతరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలని ఎంఈవోను ఎంపీపీ కోరారు. మండలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురవుతున్నాయని ఏఈని ఎంపీపీ వివరణ కోరగా, ర్యాకల్‌దేవుపల్లిలో 3, ఎలిగేడు పరిధిలో 1 చోరీకి గురవగా పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తమ సిబ్బందిని, రైతులను అప్రమత్తం చేస్తున్నామని పేర్కొన్నారు. నర్సాపూర్ ఎస్సీ, బీసీ కాలనీల్లో భగీరథ నీటి సరఫరాలో ఇబ్బందులు ఉన్నాయని విండో చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి తెలుపగా, వచ్చే వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక అధికారులు ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ యశశ్రీ పేర్కొన్నారు. సమావేశంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ మండిగ రేణుక, తహసీల్దార్ స్వర్ణ, ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఎంపీవో అనిల్‌రెడ్డి, ఎంపీటీసీలు తూడి లక్ష్మి, సావిత్రమ్మ, కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఖలీల్, మెడికల్ ఆఫీసర్ నిస్సీక్రిస్టినా, వివిధ శాఖల ఏఈలు జగదీశ్, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీటీయూకు రాజీనామా

సుల్తానాబాద్: మండలంలోని కాట్నపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు మహిపాల్‌రెడ్డి తెలంగాణ టీచర్స్ యూనియన్‌కు రాజీనామా చేసినట్లు ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ఉపాధ్యాయులు ప్రస్తుతం రాజకీయ నాయకుల్లా మారి పైరవీలకే పరిమితమయ్యారని, అందుకే రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. పీఆర్‌టీయూలో చేరుతానని పేర్కొన్నారు.

విండో చైర్మన్‌పై ఫిర్యాదు

ముత్తారం: ముత్తారం సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి సొసైటీలో అక్రమాలకు పాల్పడ్డారని సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో అదనపు కలెక్టర్ అరుణశ్రీకి కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య ఫిర్యాదు చేశారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో, దీర్ఘకాలిక పంట రుణాల మంజూరు తదితర అంశాల్లో జరిగిన కుంభకోణాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. అలాగే సహకార సంఘం రిజిస్ట్రార్, డైరెక్టర్, తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విజిలెన్స్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

‘భువనగిరి’ కారకులను కఠినంగా శిక్షించాలి



ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులు

గోదావరిఖనిటౌన్: భువనగిరిలోని వసతిగృహంలో 10వ తరగతి విద్యార్థుల మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయని, ఘటనపై విచారణ జరిపి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ఏబీవీపీ నాయకులు రాసూరి ప్రవీణ్, బండి రాజశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల వసతిగృహంలోకి ఆటో డ్రైవర్లు ఎలా ప్రవేశిస్తారని ప్రశ్నించారు. ఫిర్యాదు చేసినా వార్డెన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని అన్నారు. ఇద్దరు విద్యార్థులు మరణించినా ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విడ్డూరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల మృతికి కారణమైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించి మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉదయ్, అజయ్, సాయితేజ, రమ్య, మహేశ్వరి, రవళి, హారిక, ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు

పాలకుర్తి: కుక్కలగూడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన హెచ్‌ఎం జింక మల్లేశం, ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు శ్రీనివాసచారికి ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.

దివ్యాంగుల కేంద్రానికి ఫ్యాన్లు వితరణ

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని దివ్యాంగులకు కేంద్రానికి సుల్తానాబాద్ బాలికల పాఠశాల హెచ్‌ఎం దివాకర్ సోమవారం ఫ్యాన్లు అందజేశారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

జ్యోతినగర్: అంతర్గాం గోదావరినది నుంచి సోమవారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారంతో ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధి భరత్‌నగర్ బోర్డు వద్ద మైనింగ్ అధికారులు సాయి, సతీశ్, శంకర్ పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

జూలపల్లి: పరిసరాల పరిశుభ్రతతో పాటు యువత మత్తు పదార్థాలు, గంజాయి, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలంగాణ సాంస్కృతిక కళాసారథి కళాకారులు అబ్బాపూర్‌లో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గుడ్ల స్నేహలత, దయా నర్సింగ్, బుర్ర శంకర్, వెంకటస్వామి, స్పందన, శ్వేత, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి ఎంపీ టికెట్ మాదిగలకే కేటాయించాలి



మాట్లాడుతున్న బాపయ్య

సుల్తానాబాద్: పెద్దపల్లి ఎంపీ టికెట్‌ను మాదిగలకే కేటాయించాలని మాదిగ ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో మాట్లాడారు. ఇప్పటివరకు మాదిగలకు అన్ని రాజకీయ పార్టీలు టికెట్లు ఇస్తామని చెప్పి, మాటకు కట్టుబడి ఉండడం లేదని, మాదిగలకు టికెట్లు ఇచ్చిన పార్టీకే తమ మద్దతు ఉంటుందని వివరించారు. పెద్దపల్లి పార్లమెంట్ వ్యాప్తంగా 2 లక్షల 85 వేల మాదిగ ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. మాదిగలకు టికెట్ ఇచ్చిన పార్టీకి మద్దతు ఉంటుందని, అన్ని నియోజకవర్గాల్లో చైతన్యవంతం చేసి గెలిపించుకుంటామని వెల్లడించారు. నాయకులు మామిడిపల్లి బాపయ్య, పల్లె సదానందం, కాంపల్లి ప్రభాకర్, దుర్గయ్య, కోటగిరి పాపన్న, ప్రభాకర్, న్యాతరి శ్రీనివాస్, మంథని రమేశ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

‘నాగండ్ల’కు విద్యారత్న అవార్డు

గోదావరిఖనిటౌన్: స్థానిక కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ నాగండ్ల రవికుమార్‌కు జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ ఆదివారం మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యారత్న అవార్డు అందజేసింది. ఈ సందర్భంగా చైర్మన్‌ను సోమవారం కళాశాల సిబ్బంది, విద్యార్థులు సత్కరించారు.

ఉత్తమ సేవకు జాతీయ పురస్కారం

సుల్తానాబాద్: సుల్తానాబాద్ పట్టణం శ్రీరామ్‌నగర్‌కు చెందిన అలేటి సంపత్‌కుమార్‌కు క్రీడారంగంలో జాతీయ ఉత్తమ సేవా అవార్డును తెలుగు వెలుగు మహానంది అవార్డు నిర్వాహకుడు రాజ్‌కుమార్ అందజేశారు. వివేకానంద, సుభాష్ చంద్రబోస్ జయంతోత్సవాల సందర్భంగా హనుమకొండలో అవార్డు అందజేశారు.

సింగరేణి కార్మికుడికి సరస్వతి సమ్మాన్..

యైటింక్లయిన్‌కాలనీ: ఏఎల్‌పీ గనిలో విధులు నిర్వహిస్తున్న మాచర్ల మల్లేశ్ సరస్వతి సమ్మాన్ అవార్డు అందుకున్నాడు. సాహిత్యంలో మల్లేశ్ సేవలను గుర్తించిన ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ ఈనెల 4న మంచిర్యాల జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో జేసీఐ జోనల్ ప్రెసిడెంట్ గోవింద్ కంకాని, జిల్లా ఉపాధికల్పన అధికారి వెంకటరమణ చేతుల మీదుగా అవార్డు అందజేశారు.

ఆలయ ప్రథమ వార్షికోత్సవం



కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పెగడపల్లి పంచముఖ హనుమాన్ ఆలయంలో సోమవారం ప్రథమ వార్షికోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా రుత్వికులు మల్లావజుల ప్రవీణ్‌శర్మ, వల్లూరి సతీశ్‌శర్మ వేదమంత్రాలతో హనుమాన్ యజ్ఞం, హోమం నిర్వహించారు. మహిళల మంగళహారతులతో, భజనలు, కీర్తనలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో అలరారింది. ఆలయ కమిటీ, గ్రామస్తులు పాల్గొన్నారు.